మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

సియం కప్-2023కు ముమ్మరంగా ఏర్పాట్లు..

-పండుగ వాతావరణంలో క్రీడలు -టోర్నీల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి -ఎమ్మెల్యే ఆల ఆదేశానుసారం పోటీలు

దేవరకద్ర,మే 14 ప్రభాతవార్త: తెలంగాణ క్రీడా సంబురాల పేరుతో దేవరకద్ర మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే సియం కప్-2023కు క్రీడా పోటీలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పండుగ వాతావరణంలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే ఆల వెంకశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం ఈ క్రీడా పోటీలకు ఏర్పాట్లు చేస్తున్నారు.యువకులను క్రీడల్లో భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తుంది.గ్రామీణ క్రీడాకారుల్లో దాగిఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయాలన్న ఉద్దేశ్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.ఈ నెల 15 నుండి 17 వరకు ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు.15 నుండి 36 ఏళ్ళ వయసుగల యవతీ,యువకులు పాల్గొనవచ్చు.దీనికి గాను ముందుగా మండల స్థాయి నుండి ఈ పోటీలు ప్రారంభమవుతున్నాయి.మండల స్థాయిలో ప్రతిభ కనబరచిన వారు జిల్లా స్థాయిలో ఆడాల్సి ఉంటుంది.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచిన వారు రాష్ట్ర స్థాయిలో ఆడాల్సి ఉంటుంది.కాబట్టి ఈ పోటీలలో పురుషులు,స్త్రీలు ఆడవచ్చు. అలాగే ఖో-ఖో,వాలిబాల్,పరుగుపందెం 100 మీటర్లు,400 మీటర్లు పోటీలలో కూడ వారు పాల్గొనవచ్చు.దీనికి గాను ఆసక్తి గల వాళ్ళు యంపీడీఓ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.కావున ఆసక్తిగల యువతీ,యువకులు ఈ పోటీలలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు.

తెలంగాణ క్రీడా సంబురాల లోగో

పిడిఎస్ రైస్ గోడౌన్‌లో అగ్ని ప్రమాదం..!

- అగ్నికి ఆహుతైన 1000 క్వింటాళ్ల బియ్యం
- 70 వేల గన్ని బ్యాగులు బుగ్గిపాలు
- 40 లక్షల మేర ప్రభుత్వ ఆస్తినష్టం

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 14 ప్రభాతవార్త : సివిల్ సప్లై గోడౌన్‌లో మంటలు చెలరేగడంతో బియ్యంతో పాటు లక్షల విలువ చేసే గన్ని బ్యాగులు అగ్నికి ఆహుతైన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జడ్చర్ల పట్టణంలోని గంగాపూర్ శివారులో ఉన్న పత్తి మార్కెట్ యార్డులో ఉన్న సివిల్ సప్లై గోడౌన్‌లో ఆదివారం మంటలు చెలరేగాయి. దీంతో గోడౌన్‌లో నిల్వ ఉన్న 800ల క్వింటాళ్లకు పైగా వివిధ కారణాలతో సీజ్ చేసిన పిడిఎస్ బియ్యం 100 క్వింటాళ్లకు పైగా రేషన్ దుకాణాల బియ్యం మంటల్లో కాలిపోయాయి. 70 వేలకు పైగా గన్ని బ్యాగులు అగ్నికి ఆహుతై కాలి బూడిదయ్యాయని అందులో 13 వేల కొత్త గన్నిసంచులు కాలిపోయాయి. దీంతో సుమారు 4 లక్షల ప్రభుత్వ ఆస్తి బుగ్గిపాలైంది.గోడౌన్‌లో మంటలు అంటుకున్న విషయాన్ని గోడౌన్ కాంట్రాక్టర్ రమేష్ డిటి కిశోర్ స్థానిక ఫైర్ సిబ్బందికి సమాచారాన్ని తెలపడంతో ఘటన స్థలానికి చేరుకున్న రెండు ఫైర్ ఇంజన్లు మంటలను ఆర్పేందుకు విశ్వప్రయత్నం చేసిన ఫలితం లేకపోవడంతో ఘటన స్థలానికి చేరుకున్న జిల్లా సివిల్ సప్లై డిఎం ప్రవీణ్ ఉన్నతాధికారులతో సంప్రదించి గోడౌన్ గోడలను కూల్చేసి మంటలను ఆర్పేందుకు సుమారు నాలుగు గంటల నుండి ఫైర్ సిబ్బంది విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామారావు ఘటన స్థలానికి చేరుకుని కాలిపోతున్న గోడౌన్‌ని పరిశీలించారు. అక్కడ చేపడుతున్న సహాయక చర్యలను మంటలు ఆర్పడానికి ఫైర్ సిబ్బంది చేపడుతున్న చర్యలను పరిశీలించి గోడౌన్‌లో జరిగిన అగ్ని ప్రమాద నష్టాన్ని అంచనా వేసి సివిల్ సప్లై రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫోన్‌లో సమాచారం అందించారు. కాగాపక్కనే మరో గోడౌన్ ఉందని అందులో నియోజకవర్గానికి సప్లై అయ్యే రేషన్ బియ్యం స్టాక్ నిండుగా ఉందని ఈ మంటలు ఆ గోడౌన్‌కు అంటుకుని ఉంటే మరింత నష్టం వాటిల్లేదని సివిల్ సప్లై అధికారులు అన్నారు.

గోడౌన్‌లో అగ్నికి ఆహుతైన బియ్యం, గన్ని బ్యాగులు

అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు...

జడ్చర్ల పట్టణంలో సివిల్ సప్లై గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించి భారీగా ప్రభుత్వ ఆస్తినష్టం జరగడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్నాయి. గోడౌన్‌లో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పాటు పరిసరాల్లో మంటలు సంభవించడానికి ఎలాంటి ఆధారం లేకపోవడంతో పిడిఎస్ బియ్యం వద్ద మంటలు ఎలా చెలరేగాయని పలు అనుమానాలకు తావిస్తోంది. బీడీ కాల్చిపడేయడంతో మంటలు చెలరేగాయా లేక ఎవరైనా కావాలనే గోడౌన్‌లో మంటలు పెట్టారా అని పలు రకాలుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా ఈ ఘటనపై సివిల్ సప్లై అధికారులు లోతుగా సమగ్ర దర్యాప్తు చేపడితే గోడౌన్‌లో మంటలు చెలరేగడానికి గల కారణాలు తెలిసే అవకాశం ఉంది.

గోడౌన్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

పాలమూరు జిల్లాలో నిప్పుల కోలిమి..!

- రారెత్తిస్తున్న ఎండలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దంచికొడుతున్న ఎండలు
- కనిష్ట ఊష్ణోగ్రతలు సైతం తగ్గి గాలిలో తగ్గిన తేమశాతం
- వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనం
- జాగ్రత్తలు తీసుకోవాలని వైధ్యుల సూచన

దేవరకద్ర,మే 14 ప్రభాతవార్త: ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎండలు దంచికొడుతున్నాయి..దీంతో జిల్లా నిప్పుల..కోలిమిగా మారి ంది. ఎండలు ప్రజలను రారెత్తిస్తున్నాయి. భానుడి తాపానికి జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.భానుడు ఉగ్ర భానుడిలా తాండవిస్తున్నాడు.. ఎండలకు భయపడి ప్రజలు మధ్యాహ్నం వేళ భయటకు వళ్ళే సహాసం చేయడం లేదు.ఉదయం నుండే ఉగ్రభానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు.అల్పపీడనం కారణంగా నాల్గు రోజుల పాటు చల్లబడ్డ వాతావరణం మళ్ళీ ఒక్కసారిగా వేడెక్కింది.ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఊష్ణోగ్రతలు దాదాపు 40 నుండి 42 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.కనిష్ట ఊష్ణోగ్రతలు సైతం తగ్గి గాలిలో తేమశాతం తగ్గడంతో వేడిమికాస్త మరింతగా పెరిగింది.వడగాల్పులు బాగా వీస్తున్నాయి.సూర్యప్రతాపం జిల్లాలో రోజురోజుకు పెరుగుతుంది.ఉదయం 9 అయిదంటే చాలు సూర్యుడి సుర్రు మంటున్నాడు.ఓ పక్క వేడిమి,మరో పక్క ఉక్కపోతతో జనం వేడిమికి తల్లడిల్లిపోతున్నారు.సాయత్రం 6వరకు కూడ ఎండ తీవ్రత తగ్గడం లేదు.ఎండల కారణంగా ప్రధానరహదారులు,కూడళ్ళు జనం లేక వెలవెలబోతున్నాయి.దీంతో వ్యాపారస్తులు,వ్యవసాపనులు చేసుకొనే రైతులు ఇబ్బందుల పాలవుతున్నారు.చిన్నారులు,వృద్ధులు వేడిమిని తట్టుకోలేక పోతున్నారు.వడదెబ్బల బారిన పడకుండా జనం శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు.ఫ్యాన్లు,కూలర్లు,ఏసీల కింద సేదతీరి ఉపశమన ం పొందడానికి ప్రయత్నిస్తున్నారు.ఈ తరుణంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వైధ్యులు సూచిస్తున్నారు.

జనం లేక వెలవెలబోతున్న ప్రధాన పోస్టాఫీస్ కూడలి

నడి రోడ్డుపై తెగిపడ్డ హైటెన్షన్ వైర్లు..!

- సమయస్ఫూర్తితో వ్యవహరించిన ట్రాఫిక్ కానిస్టేబుళ్లు..
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఘటన

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే14,ప్రభాతవార్త : విద్యుత్ హైటెన్షన్ వైర్లు తెగి రోడ్డు మీద పడడంతో సమయస్ఫూర్తిగా వ్యవహరించి ప్రమాదం జరగకుండా ట్రాఫిక్ పోలీసులు వ్యవహరించిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్ పక్కన ఆర్‌అండ్‌బీ చౌరస్తా వద్ద భారీ కాంక్రీట్ మిక్చర్ విద్యుత్ వైర్‌కు తగలడంతో వైర్ తెగిపోయి రోడ్డు మీద పడింది. దీంతో అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ కురుమయ్య గమనించి సహచర సిబ్బందితో కలిసి కర్ర సాయంతో వైర్‌ను పైకి లాగి కట్టారు. సమయానికి అటుగా ఎవరూ పాదచారులు, వాహనదారులు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతరం ట్రాఫిక్ పోలీసులు, జర్నలిస్టులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే వైర్‌లో విద్యుత్ ప్రవహిస్తుండడంతో కర్రకు వైర్ తగిలించి పైకి ఉంచి వ్యక్తిని అక్కడే ఉంచారు. విద్యుత్ అధికారులు వచ్చే వరకు ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. విద్యుత్ ఏఈతో పాటు అధికారులు వెంటనే అక్కడకు చేరుకొని వైర్‌ను సరిచేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ట్రాఫిక్‌ను దారి మళ్లిస్తున్న పోలీసులు

సమ్మర్ క్యాంపు కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

వేసవి సెలవులలో క్రీడా నైపుణ్యం పెంపొందించుటకు ఉపయోగించుకోవాలి

గద్వాల ప్రతినిధి,మే 14 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందుతున్న కబడ్డి క్రీడాకారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కబడ్డి కిట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగిందని,ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులలో నైపుణ్యం పెంచుటకు సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడాకారులకు అన్ని రకాలకు సంబంధించిన క్రీడలకు ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి యువకుడు విద్యతో పాటుక్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలని, క్రికెట్, కబడ్డిలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగిందని మంచి ఆట నైపుణ్యం సాధించి మీ తల్లిదండ్రులకు మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా హెచ్‌జిఎఫ్ సెక్రెటరీ బిఎస్ ఆనంద్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కె. ప్రభాకర్, పిడి హేమావతి పిఇటి స్రవంతి, జిల్లా కబడ్డి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కబడ్డి నరసింహ, కరెంటు నగేష్, చందు సారాయి (ఎన్ఐఎస్‌యు కబడ్డి కోచ్) టి. రవి, రైల్వే పాషా, గట వీధి గ్రౌండ్ కోచ్ క్రికెట్ కోచ్ శ్రీను, థాయ్‌క్వాండో కోచ్ శ్రీహరి, కుంగ్ ఫు మాస్టర్ అన్వర్, సీనియర్ కబడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపు క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని అనుసరించాలి...

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 14, ప్రభాతవార్త:మానవాళి యొక్క సుఖ శాంతి సౌభాగ్యము, ఆయురారోగ్య, ఐశ్వర్యములను కాంక్షించి లోకోద్ధరణతత్పరులగు మహనీయుల యజ్ఞయాగాది క్రతువులు, జప, తపములు, ప్రవచనములు, భజనల ద్వారా మనలో ఆధ్యాత్మికతను పెంపొందించుటకే స్వామి వారి కళ్యాణోత్సవాలను, యజ్ఞ హోమ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. తిమ్మాజిపేట మండలంలోని చేగుంట గ్రామంలోని బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు కన్నుల విందుగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రిక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయని ఆయన పేర్కొన్నారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులను, నాయకులన ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

బొడ్రాయి ఉత్సావాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

యువతకు ఆదర్శ ప్రాయుడు..మహారాజ్ చత్రపతి శివాజీ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 14, ప్రభాతవార్త:హిందు సామ్రాజ్య రక్షకుడు, యువతకు ఆదర్శప్రాయుడు, దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశ ప్రేమికుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన ఏకైక పేరు చత్రపతి శివాజీ అని వారు గుర్తు చేశారు. మొఘులుల దాడుల నుంచి హిందు మతాన్ని రక్షించిన ఘనత ఆ మరాఠ యోధుడికే దక్కుతుందని, మహిళల పట్ల అపారమైన గౌరవం కలిగి ఉండేవారన్నారు. అన్ని కళలు కలిగిన గొప్ప వీరుడని కొనియాడారు.చత్రపతి శివాజీ చూపిన మార్గంలో యువత నడవాలని, ప్రతి పౌరుడు దేశం కోసం చత్రపతి శివాజీ స్ఫూర్తితో దేశం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ప్రాంతాల్లో ఈ ప్రాంతాన్ని జంక్షన్‌గా అభివృద్ధి చేసి శివాజీ జంక్షన్ అని పేరు పెడుతామని తెలిపారు. రాబోవు రోజుల్లో శివాజీ విగ్రహం ప్రక్కన స్వామి వివేకానంద, మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని, పూర్తి సహయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రతి గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

దమగ్నపూర్ ప్రజల కల నెరవేరింది..

సిసికుంట మండలం దమగ్నపూర్ గ్రామానికి బిటిరోడ్డు నిర్మాణం పనులు పూర్తి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

పూర్తయిన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యేఆల

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే14 ప్రభాతవార్త:చిన్నచింతకుంట మండలం పర్కా పూర్ రోడ్డు నుంచి దమగ్నపురం గ్రామం వరకు 90 లక్షలతో 1.4కి.మీ. కొత్తగా బిటి రోడ్డు నిర్మాణం పనులు పూర్తయిన సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ దమగ్నాపూర్ ప్రజల ఏళ్ల నాటికల నెరవేరింది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. మారుమూల గ్రామాలలో సైతం రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు సీఎం కెసిఆర్ కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్నారన్నారు. పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పేదల సంక్షేమ ప్రభుత్వం, ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి ప్రతి అక్కా చెల్లెళ్లకు అన్నదమ్ములకు ఏదో ఒకరూపంలో సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుతున్నాయన్నారు.ఆసరా పింఛన్,బిడి పింఛన్, కళ్యాణలక్ష్మి, ముఖ్య మంత్రి సహాయనిధి రైతుబంధు, రైతుభీమా, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది. దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మన తెలంగాణ సర్కార్ చేపడుతుందన్నారు.

సోమనాద్రిని బీఎస్పీ పార్టీలోకి ఆహ్వానించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ఇటిక్యాల,మే 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు సోమనాద్రిని ఆదివారం ఆయన నివాసంలో బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆయన నివాసంలో బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కలిసి బిఎస్పీ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు శంకరమ్మ జ్ఞాపకార్థం ఏడాదిగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉండి పోతురా జు శంకరమ్మ సేవాదళం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం తనవంతుగా చేస్తున్నారు. ఈసందర్భంగా పేద ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్ర మాలు ప్రజలకు దగ్గరవుతుండగా లాంటి విద్యావంతున్ని బీఎస్పీ పార్టీలోకి ఆహ్వానించాలని స్వయంగా ఆదివారం మధ్యాహ్నం కొండే రులోని సోమరాజు నివాసానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేరుకుని ఆహ్వానించినట్లు సోమనాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆలోచించి చెబుతానని వారికి చెప్పారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సోమనాద్రి మర్యాద పూర్వకంగా శాలువా, పూల మాలతో సత్కరించారు. కార్యక్ర మంలో బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు కేశవరావు, జిల్లా ఇంఛార్జి ఎంజి కృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

సోమనాద్రి నివాసంలో బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న సోమనాద్రి

కన్నుల విందుగా రథోత్సవం..

స్వామివారి రథోత్సవం

మహ్మదాబాద్,మే 14 ప్రభాతవార్త :మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో ఆదివారం ఘనంగా అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామి రథోత్సవ జాతర ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజామున మూడు గంటల నుండి రథోత్సవంపై స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామి నామస్మరణ చేస్తూ స్వామివారి భజన పారాయణం చేస్తూ ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ఇతర జిల్లాల నుండి భక్తులు వచ్చి స్వామివారికి అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి పల్లకిసేవ అనంతరం బొడ్రాయి బోనాలు గ్రామంలో ప్రతి ఇంటినుండి ఆడపడుచులు బోనం ఎత్తుకుని ఊరేగింపుగా బొడ్రాయి దగ్గరికి వచ్చి బొడ్రాయి చుట్టు ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి..ఎంతో మహిమాన్వితమైన శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామిని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం ఇతర జిల్లాల నుండి మండలాల నుండి భక్తులు పెద్దఎత్తున ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీసుకుని వెళ్లడం జరుగుతుంది. ఎంతో మహిమాన్వితమైన శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామిని భక్తులు నిత్యం ఆరాధిస్తూనే ఉంటారు. ప్రతి ఏటా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, ఎంపిటిసి కోట్ల రాము లమ్మ, ఆలయ నిర్వాహక సభ్యులు తెలిపారు.

రథోత్సవంలో పాల్గొన్న ప్రజలు

బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కు అందజేత...

కల్వకుర్తి,మే 12, ప్రభాతవార్త:కల్వకుర్తి మున్సిపాలిటికి బి.ఆంజనేయులు భార్య జయంతి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసు పత్రిలో చికిత్స చేయించుకుంది. సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చే సుకోగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డి రూ.1లక్ష సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయిం చి ఆదివారం బాధిత కుటుంబ స భ్యులకు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌తో కలిసి సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిం చారు.ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలను ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందుంటుం దన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎప్పుడు అధైర్యపడకుండా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం పలువివాహాల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లెల్ల మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు, కౌన్సిలర్ గోరటి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్, నాయకులు శ్రీశైలం, చంద్రకాంత్, ఆంజనేయులు, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

ప్రమాద భరితంగా ట్రాన్స్‌ఫార్మర్..

వెల్దండ, మే 14 ప్రభాతవార్త:జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మరంగా ప్రమాదకరంగా ఉంది. చిన్నారుల కు సైతం అందే ఎత్తులో ఉండ టం, కంచె లేకపోవడంతో చిన్నా రులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వె ళితే... మండల పరిధిలోని రాఘా యిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ శవ్వ అచ్చాలు రాములు ఇంటి ప్ర హరి ప్రక్కన ఏర్పాటు చేసిన ట్రా న్స్‌ఫార్మర్ చిన్న పిల్లలకు సైతం అందే విధంగా ఉంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నామని కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ విషయంపై సర్పంచ్ వివరణ అడుగగా. ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి లేదా ఎ త్తులో ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు విన్నవించిన స్పందించడం లేదని ఆమె తెలిపారు. ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటన చోటు చేసుకుంటే విద్యుత్ అధికారులే బాధ్యత వహించాలని, ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి ప్రజలకు మేలు చేపట్టాలన్నారు.

గార్లపాడు మండల సాధనకోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తా..

కోయిల్‌కొండ,మే 14 ప్రభాతవార్త : గార్లపాడు మండల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తా మని గార్లపాడు మండల సాధన సమితి జెఏసి కో కన్వీనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. అతిపెద్ద మండలంగా ఉన్న కోయిల్‌కొండ మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం గార్లపాడు గ్రామాన్ని రెండ వ మండలంగా ప్రకటించాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టి ఆదివారం తో 114వ రోజుకు చేరుకున్నా ప్ర భుత్వం స్పందించడం లేదని దీం తో మండల సాధన కోసం కదిలి వచ్చే గ్రామాల ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జేఏసి నేత వెంకట్రామిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు గార్లపాడు గ్రామాన్ని వెంటనే నూతన మండలంగా ప్రకటించి ప్రజల కోరిక నెరవేర్చాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల సాధన సమితి నాయకుడు దామాయపల్లి వెంకటేష్, కావలి గోపాల్, రాజేందర్ యాదవ్, అంజి యాదవ్, వెంకటేష్, కావలి రాములు, రంగన్నయాదవ్, రాజేందర్, చంద్రమౌళి, దుంప రాములు, హనుమంతు పాల్గొన్నారు.

అమ్మ దైవంతో సమానం..

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 14 ప్రభాతవార్త : అమ్మ దైవంతో సమానమని, జన్మనిచ్చిన తల్లి రుణం తీర్చుకోలేనిదని మనసేవా సమితి అధ్యక్షులు వి. వేణుగోపా లాచారి అన్నారు. ఆదివారం మ నసేవాసమితి ఆధ్వర్యంలో మాతృ దినోత్సవం సందర్భంగా తల్లులకు పండ్లు, బెడ్లు ఆమె పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తన పిల్లలను పెంచి పోషిస్తూ ఇంటిని చక్కబెడుతుంద న్నారు. అమ్మ రేపటి భవిష్యత్తు కోసం నిత్యం శ్రమిస్తుందని, తాను ప్రతి పని పిల్లల ఆనందం కోసమే చేస్తోందన్నారు. నిత్యం తమ చిన్నారుల ఆలనాపాలనా చూస్తూనే వారి ఎదుగుదల కోసం ఆరాటపు తుందన్నారు. సమాజంలో చట్టాలు సైతం తల్లికి మరింత రక్షణగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో డా. సూర్య, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, క్రీడలు కార్యదర్శి గోనెల రాధాకృష్ణ, సిబ్బంది లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మ్యాచ్ ప్రారంభించిన బండ్లసాయి సాకేత్‌రెడ్డి

గద్వాల ప్రతినిధి,మే 14 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని బిసి కాలనీలో కౌన్సిలర్ జయమ్మ కోటేష్ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన బిసి కాలనీ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్‌లో జెకె బిల్డర్స్ వర్సెస్ బిసి కాలనీ కింగ్స్‌కు టాస్ వేసి బండ్ల సా యి సాకేత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకు డు కృష్ణకుమార్‌రెడ్డి, గద్వాల పట్టణ బిఆర్ ఎస్ అధ్యక్షులు తెలుగు గోవింద్, నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మన్యంకొండలో తిరుచ్చిసేవపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు..

- అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం

మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

స్వామివారికి మహామంగళ హారతి ఇస్తున్న అళహరి రామకృష్ణ

దేవరకద్ర,మే14 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్ర దాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వా మివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపా రవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు ని ర్వహించారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసే వపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివా రిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భ క్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్ర మంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసిం హ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ మత్స్యసంఘం అధ్యక్షుడిగా కోళ్ల వెంకటేష్..

ప్రధాన కార్యదర్శిగా చందాపురం శంకర్, ఉపాధ్యక్షుడికి వాకిటి శ్యామ్.. తొమ్మిది మంది డైరెక్టర్లు ఏకగ్రీవం

మత్స్య సహకార సంఘం కమిటికి నియామక పత్రం సమర్పిస్తున్న దృశ్యం

అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

మక్తల్,మే 14 ప్రభాతవార్త : మక్తల్ మత్స్య సహకార సంఘం అధ్య క్షుడిగా కోళ్ల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం ముది రాజ్ భవన్‌లో జరిగిన ఎన్నికల్లో భాగంగా 9 మంది డైరెక్టర్లు, అధ్య క్షుడిగా కోళ్ల వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ప్రతిపాదించగా, అధ్యక్షుడిగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారులు లావణ్య, ఆంజనేయులు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా చందాపురం శేఖర్, ఉపాధ్యక్షుడిగా వాకిటి శ్యా మ్, కోశాధికారిగా వల్లంపల్లి లక్ష్మణ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటికి నియామక పత్రాలను అధికారులు అందజేశారు. అనంతరం అధ్యక్షుడు కోళ్ల వెంకటేష్‌తో పాటు ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, కోశాధికారిలను సభ్యులు శాలువా, పూలమాలలతో స త్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం మక్తల్ మత్స్య సహకార సంఘం నూతన కమిటి సభ్యులతో పాటు ఇతర సభ్యులు ముదిరాజ్‌ల ఆరాధ్య దైవమైన పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మక్తల్ మత్స్య సహకార సంఘం నూతన కమిటి ఎంపిక ఏకగ్రీవానికి సహకరించిన ప్రతిఒక్క సభ్యునికి అధ్యక్షుడు కోళ్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చందాపురం శేఖర్, ఉపాధ్యక్షుడు వాకిటి శ్యామ్, కోశాధికారి వల్లంపల్లిలక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లుమామిళ్లకిష్టప్ప, తిరుపతి, నర్సింలు, కర్నిగోపి, బొమ్మ నుపాడుసత్యమ్మ, వాకిటిపాపమ్మ, సభ్యులు వాకిటిఅంజయ్య, కావలిశ్రీహరి, కావలిఆంజనేయులు, మామిళ్లబుగ్గప్ప, కట్టా వెంకటేష్, కల్లూరి రవికుమార్, వాకిటిహన్మంతు, మామిళ్లపృథ్వీరాజ్, వాకిటిఅంజి, వాకిటిఅశోక్, నరెందర్, వాకిటి రమేష్, మూర్తి పాల్గొన్నారు.

న్యాయం చేసేంత వరకు పోరాడతాం..

సీడ్ పత్తిరైతుల ఆవేదన ముగ్గురు రైతుల విత్తన పత్తి

శాంపిల్‌ని ఒకే లాట్ మెంబర్ కింద షాంపుల్ పంపిన ఆర్గనైజర్

శాంపుల్ రిపోర్టు చూయిస్తున్న దృశ్యం

గద్వాల ప్రతినిధి,మే 14 ప్రభాతవార్త : ముగ్గురు రైతుల విత్తనపత్తి శాంపిల్స్‌ను ఒక లాట్ నంబర్ కింద శాంపుల్ పంపి బిజ్జారం సత్యారెడ్డి అనే ఆర్గనైజర్ ఫెయిల్ చేశాడని రైతులు ఆరోపిస్తున్నారు. బింగిదొడ్డి గ్రామానికి చెందిన దొడ్డన్నను సబ్ ఆర్గనైజర్‌గా చేర్చుకుని, ఫెయిల్ కాకుండా ఫెయిల్ అయిందని చెప్పి అలాగే రైతుల విత్తనాలు కలిపి ఒకే లాట్ నంబర్ కింద పంపి ఫెయిల్ అయిందని చెప్పి రక రకాలుగా మోసం చేసి తన ఆస్తిని బిజ్జారంకు చెందిన సత్యారెడ్డి తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని బింగిదొడ్డి గ్రామానికి చెందిన దొడ్డన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2016,17 సంవత్సరంలో ముగ్గురు రైతులు కంద్రారెడ్డి, చిన్న కొండారెడ్డి, తిమ్మారెడ్డిలు విడివిడిగా పండించుకుంటున్న పత్తి విత్తనాన్ని జిఓటి పరీక్షల తదనంతరం ముగ్గురు రైతులకు ఫెయిల్ అయిందని చెప్పగా, ఆముగ్గురు రైతులు సబ్ ఆర్గనైజర్ అయిన దొడ్డన్న దగ్గరకు వచ్చి మంచిగా పంటను పండించిన విత్తనాలు ఎలా ఫెయిల్ అవుతాయని అడగగా దొడ్డన సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకోగా మొత్తం ముగ్గురు రైతులకు సంబంధించిన విత్తనపత్తి శాంపిల్స్ ఒకే రైతుపేరు కింద ఒకే లాట్‌నంబర్ కింద ఫెయిల్ అయిందని తెలిపారని దొడ్డన్న ఆవేదన వ్యక్తం చేశారు. అసలు విడివిడిగా పండించిన విత్తనపత్తిని వేర్వేరుగా టిసిల కింద పంపి, లాట్ నంబర్ కేటాయించాల్సి ఉండగా బిజ్జారం సత్యారెడ్డిని అనే ఆర్గనైజర్ ఒకే లాట్ నంబర్ కింద ఎలా శాంపిల్ తీస్తారని ఏ ఒక్కరు పంట బాగా పండిచకపోయినా అందరి విత్తన పత్తి ఫెయిల్ అవుతుంది కదా అని అన్నారు. లాట్ నంబర్ 161018120 మొత్తం 16 క్వింటాళ్ల 29 కేజీలుగా కంద్రారెడ్డి పేరు మీద తీసి పంపారని వాస్తవానికి మాకు మాత్రము ఒకే లాట్ నంబర్ ఇస్తూ ముగ్గురు రైతుల పేర్లు వేర్వేరుగా ఇచ్చారని అన్నారు. ఇప్పుడు ఆ రైతులందరూ వచ్చి నా ఇంటి ముందుకు వచ్చి నన్ను డబ్బులు అడుగుతున్నారని నాకు న్యాయం చేయకపోతే కలెక్టర్‌కు తదితర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడమే కాకుండా హైదరాబాద్‌లో రాష్ట్ర రుణ విమోచన కమిషన్‌కు మానవ హక్కుల కమిషన్‌కు ఫిరానయదు చేస్తానని, హైకోర్టును ఆశ్రయిస్తానని అన్నారు.

ఘనంగా సయ్యద్ సద్రుద్దీన్ షా ఊర్సు ఉత్సవాలు...

దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముతవల్లి షేఖ్ ఫహీమొద్దిన్ చిస్తీ ఉల్ ఖాద్రీ, ముస్లిం సోదరులు

గంధోత్సవం తీసుకెళ్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 14 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ పట్టణంలోని నాగనూలు రోడ్డున గల సయ్యద్ సద్రుద్దిన్ షా ఖాద్రీ రహ మతుల్లా అలై ఊర్సు ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి గంధో త్సవాన్ని భక్తి శ్రద్ధల మధ్య ఘనం గా నిర్వహించారు. దర్గా ముతవ ల్లి షేఖ్ ఫహీమొద్దిన్ చిస్తీ ఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో మహబూబ్ సుభాని వీధిలోని షేక్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలు దేరి భక్తి వచనాలు, డప్పు సాధన తో దర్గా వద్దకు గంధం చేకూరిం ది.అనంతరం దర్గా వద్ద ఖవ్వాలి, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్న, ప్రసాద వితరణ కార్యక్ర మాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సోమవారం దర్గా వద్ద చిరాక్ (దీపోత్సవం)తో పాటు ధార్మిక, ఆధ్యాత్మిక, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

యువత క్రీడల్లో దేశస్థాయిలో రాణించాలి

ఎర్రవల్లిలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇటిక్యాల,మే14 ప్రభాతవార్త:యువత క్రీడలపై దృష్టిపెట్టి, దేశ స్థాయిలో రాణించాలని ఆటలలో గెలు పోటములు సమానంగా స్వీక రించాలని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. ఎర్రవల్లి కొత్త మండలం ఏర్పాటుకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయ డంతో అందులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే అబ్రహాం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, సర్పం చ్‌లు జయచం ద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, మల్లన్న, వీరన్న, ఈదన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులు గుమ్మ గోవర్ధన్, లోకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను మించిన దైవంలేదు..

ఘనంగా మదర్స్‌డే వేడుకలు

నారాయణపేట ప్రతినిధి,మే 14 ప్రభాతవార్త : సృష్టిలో తల్లిదండ్రు లను మించిన దైవం లేదని పసితనం నుండే తమ పిల్లలకు క్రమ శిక్షణ, దేశభక్తి, సంస్కృతి సంప్రదాయంతో పాటు ముఖ్యంగా తల్లి దండ్రులను గౌరవించడం నేర్పించి దేశానికి ఉపయోగపడే ప్రయోజ కులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులదే అని ప్రముఖ వైద్యులు గీత విశ్వనాథ్ అన్నారు. ఆదివారం తమ ఆసుపత్రిలో మదర్స్‌డే వేడుకల సందర్భంగా బేబి శ్రీఫవి, సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్ గీత విశ్వనాథ్ దంపతులను పూలమాల, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో గీత ఆసుపత్రి సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

రైలుకింద పడి యువకుడు ఆత్మహత్య

దేవరకద్ర, మే 14 ప్రభాతవార్త : దేవరకద్ర మండలం వెంకటాయ పల్లి సమీపంలో ఆదివారం రైలు కిందపడి ఓ యువకుడు ఆత్మ హత్య చేసుకున్నాడు. రైల్వే ఎస్సై అక్బర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాయపల్లి గ్రామానికి చెందిన శివకుమార్ (23) గతకొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నా డు. మతిస్థిమితం కోల్పోయి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకు న్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిమిత్తం శివకు మార్ శవాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై అక్బర్ తెలిపారు.

రాచాలను కలిసిన పొంగులేటి

వనపర్తి ప్రతినిధి,మే 14 ప్రభాతవార్త : బిసి పొలిటికల్ జెఎసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్‌ను ఖమ్మం, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం కొత్తకోటలో కలిశారు. ఆదివారం వనపర్తిలో బిఆర్ఎస్ అసమ్మతి నాయకులు నిర్వహిస్తున్న ఆత్మగౌరవ సభకు వెళ్తున్న పొంగులేటి, ఇతర నాయకులు కొత్తకోటలోని రాచాల నివాసానికి వచ్చి తేనీరు సేవించి తాజా రాజకీయ పరిస్థితులపై కాసేపు చర్చించారు. తన నివాసానికి వచ్చిన పొంగులేటిని రాచాల దంపతులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి మండల కన్వీనర్ అంజన్న యాదవ్, మేఘనాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మక్తల్,మే 14 ప్రభాతవార్త : పట్టణంలోని 7వ వార్డులో ఎస్‌డిఎఫ్ నిధులు రూ. కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఎమ్మెల్యే రామ్మో హన్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ రాజేష్‌గౌడ్, కౌన్సిలర్లు కలాల్‌జ్యోతి, శ్వేతా, విష్ణు వర్ధన్‌రెడ్డి, చీరాల సత్యనారాయణ, శంశుద్దిన్, ఉస్మాన్‌సాబ్, నబిసా బ్, ఉప్పరి అంజి, ఇసాక్‌సాబ్, కాకులారం అశోక్, సోంభూపాల్‌గౌ డ్, నీలగౌడ్, 7వ వార్డు కాలనీ వాసులు పాల్గొన్నారు.

రేపు జడ్చర్లకు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 14, ప్రభాతవార్త : రాష్ట్ర సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మంగళవారం జడ్చర్ల రానున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. మల్లు బట్టి విక్రమార్క యాత్ర షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం లూప్‌నగర్ లో కొనసాగుతున్నది. ఈ సందర్భంగా ఆదివారం మల్లు బట్టి విక్రమార్కతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జడ్చర్లలో నిర్వహించే పాదయాత్రకు సంబంధించిన అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో టీపీసీసీ నేత మల్లు రవి పాల్గొన్నారు.

సాయిగణేశ్ నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు అడిగితెలుసుకుంటున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

మార్నింగ్ వాక్‌లో సమస్యలపై ఆరా తీసిన చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, మే 14, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని సాయి గణేశ్‌నగర్ కాలనీలో ఆదివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా చైర్మన్ బి. కొండల్ రెడ్డి పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. కాలనీలో రోడ్లు, విద్యుత్, నీటి సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఎదైనా సమస్యలుంటే తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గతంలో రోడ్లు గుంతల మయంగా ఉండగా కాలనీవాసుల అభ్యర్థన మేరకు మట్టిపోయించి రోడ్లల్లోని గుంతలను పూడ్చివేసినట్లు తెలిపారు. ఎ సమస్యలున్నా తన దృష్టికి వస్తే పరిష్కరిస్తానని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కాలనీవాసులు గణేశ్, బుచ్చిరెడ్డి, ప్రవీణ్‌కుమార్, సత్యం, చెన్నూరు శ్రీనివాస్, అలీభాయ్, కోటిరెడ్డి, దిలీప్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం

జిల్లెడు చౌదరిగూడ, మే 14,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవన్ ఆవరణలో సోమవారం సీఎం కప్ 2023 క్రీడాపోటిలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రాడా పోటీలు ఈ నెల 15వ తేది నుంచి 17వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొ న్నారు. కబ్బడి, వాలీబాల్, కో కో , రన్నింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గల యువతి యువకులు క్రీడల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్థల పరిశీలిన చేసిన కాంగ్రెస్ నాయకులు

స్థల పరిశీలన చేస్తున్న కాలంగ్రెస్ నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, మే 14,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణ స్థలంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని రాజుతో పాటు మండల నాయకులు పరిశీలించారు. సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని సన్నహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీఎల్‌పి నేత బట్టి విక్రమార్క పాల్గొంటున్నట్లు తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్యనారాయణరెడ్డి, అంజనేయులు, సలీమ్, వెంకట నర్సింహారెడ్డి, అశోక్, శివకుమార్, రాంరెడ్డి, యాదగిరి, నీలయ్య, రవి, యాదయ్య, జంగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయలో పిఎసిఎస్ చైర్మన్ పూజలు

ప్రత్యేక పూజలో పాల్గొన్న గంప వెంకటేష్ గుప్తా

కడ్తాల్,మే 14 ప్రభాతవార్త : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తున్నదని డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా పేర్కొన్నారు. హిందువుల ఆరాధ్య దైవం హనుమాన్ జయంతి సందర్భంగా కడ్తాల్ పట్టణ కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు భక్తి భావాలు అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బాచిరెడ్డి వెంకట్‌రెడ్డి దంపతులు, అశోక్‌రెడ్డి, హనుమాన్ యూత్ అధ్యక్షులు మహెందర్‌రెడ్డి, జగదీష్, తరుణ్, మల్లేష్, శ్రీమన్నారాయణ పంతులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన విఠల్‌రెడ్డి



వదువరులను ఆశీర్వదీస్తున్న విఠల్‌రెడ్డి

పెద్దేముల్, మే 14, ప్రభాతవార్త: పెద్దెముల్ మండలంలోని కందనెల్లి జీపీఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు, మంబాపూర్ గ్రామానికి చెందిన ఎస్.నారాయన్‌రెడ్డి కుమారుడు భరత్‌తేజరెడ్డి వివాహానికి సీనియర్ నాయకులు పి. విఠల్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధువరులైన భరత్‌తేజరెడ్డి, హరిణిలను ఆశీర్వదించారు. వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వరించిన వారిలో పెద్దేముల్ మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు మారెపల్లి వెంకట్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, శిబ్లి, పాండురంగారెడ్డి, గౌతపూర్ రాంరెడ్డి, జనగాం ముకుంద్‌రెడ్డి, నాగులపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

కొల్చారం, మే14 ప్రభాతవార్త:

పేదింటి ఆడబిడ్డ వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రామిరెడ్డి రఘువీరారెడ్డి ఆదివారం పుస్తె మెట్టెలు అందజేశారు. మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన బాలమణి, యాదయ్య దంపతుల కుమార్తె దివ్య వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి మంగలి లింగం, శక్తి కేంద్రం ఇంచార్జి సిద్ధిరాంరెడ్డి, ఒగ్గు మహేష్ యాదవ్, రేవు మల్లేష్ యాదవ్, గవ్వల భూమయ్య యాదవ్, బ్యాగరి సురేష్, ఉప స్పంచి బాబు, కోల రవి, కోల పోచయ్య, గ్రామ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పించి రాజ్యాంగ పీఠికను ప్రదర్శిస్తున్న కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు

రాజ్యాంగంతో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: బాబాసాహెబ్ రచించిన భారత రాజ్యాంగం అని న్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక నా య్యం కల్పించిందని పోచారం మున్సిపల్ కౌన్సిలర్-సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షులు బెజ్జంకి హరిప్రసాద్‌రావు అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 109వ వారం నిత్య పూల కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోచారం మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ అన్ని వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే భారత రాజ్యాంగాన్ని అగ్రగామిగా నిలిపారని, రాజ్యాంగ ఫలాలు అందిరికి చేరి న్యాయం కల్గించాలని పేర్కొన్నారు. రాజ్యాంగంతో ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు సిద్ధించి పదవులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజ్యంగ పీఠికపై అందరూ ప్రమాణం చేసి పుస్తకాన్ని ప్రదర్శిం చారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు కె.నర్సింగ్‌రావు, ఎం. రాజేశ్‌కుమార్, ఎం.యాదగిరి, సాయిరాజ్‌నాయక్, గణేశ్, నారాయణ, పరందాస్, జాంనాయక్, అర్జున్, లింగం, వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు, మహిపాల్, జంగయ్య, గణేశ్‌గౌడ్, ఆనంద్, విష్ణు, భరత్, నర్సింగ్‌రావు, సచిన్, నితిన్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుండి, ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం

మోథోడిస్ట్ జిల్లా అధికారి విజయరత్నం

ముగింపు సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

మొయినాబాద్, మే 14, ప్రభాతవార్త : బాల్య వయసులో ఆధ్యాత్మిక చింతన వైపు పిల్లలను నడిపించాలి, బాలుడు నడవాల్సిన త్రోవను బాల్యవయస్సులోనే నేర్పించాలని మొయినాబాద్ మోథోడిస్ట్ చర్చ్ జిల్లా అధికారి రెవ.బి.విజయరత్నం అన్నారు, శనివారం రాత్రి మొయినాబాద్ మోథోడిస్ట్ చర్చిలో వెకేషన్ బైబుల్ పాఠశాలను గత సోమవారం నుండి శనివారం సాయంత్రం వరకు మోథోడిస్ట్ సంఘం సండేస్కూల్ విద్యార్థులతో నిర్వహించారు, ఈ కార్యక్రమం వి.బి.ఎస్ డైరెక్టర్ రజిని సూబాష్ అధ్యక్షతన నిర్వహించారు, గత 5 రోజులుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సండేస్కూల్ టీచర్‌లుగా, మంజుల, సుబాష్, రేచల్, హేమ, జెస్సిలు 5 రోజులుగా సండేస్కూల్ పిల్లలకు క్రీస్తు మార్గము గూర్చి, బైబుల్ పాఠాలు, భోధిస్తు ,డ్యాన్స్‌లు, పాఠలు నేర్పించారు, శనివారం సాయంకాలం, వి.బి.ఎస్ పాఠశాల ముగింపు కార్యాక్రమం నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా మోథోడిస్ట్ మొయినాబాద్ జిల్లా అధికారి రెవ.బి.విజయరత్నం, స్మితా. విజయరత్నం, పాస్టర్ జోయెల్, రోజ్‌లిన్ జోయెల్ హజరయ్యారు, సండేస్కూల్ విద్యార్థులు, 5 రోజులుగా క్రీస్తు, గూర్చిన చరిత్రను, బైబుల్ పాఠాలను, కంటస్త వాఖ్యాలను, క్రీస్తు గూర్చిన ఆట,పాఠలతో అందరిని అల్లరించారు, చివరిగా వాక్యబోధన చేస్తు జిల్లా అధికారి బాల్యంలోనే చిన్న పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోనేలా తల్లి,దండ్రులు చూడాలని అన్నారు, దేవుని యందు, భయ,భక్తులు కలిగి జీవించుట క్రీస్తు యేసుకు ఎంతో ఇష్టమైందని, ఒక సమయంలో క్రీస్తు సువార్త చేస్తున్న సందర్భంలో చిన్న పిల్లలు ఆయన వద్దకు వెళ్తుండగా కోంత మంది ఆపారని, అప్పుడు క్రీస్తు చిన్నవారిని నా యోద్దకు రానివండి, వారిదే పరలోక రాజ్యమని అన్నారు, అనే మాటను గుర్తుచేస్తు, యేసుక్రీస్తుకు చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని తెలిపారు, బైబుల్‌ల్లో బాల్యం గూర్చి ఒక చక్కటి మాట ఉందని, గుర్తు చేస్తు, ఆ మాట బాలుడు నడవాల్సిన త్రోవను వానికి నేర్పుము, వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తోలిగిపోడని, సామేతల 22: 6వ మాటను గ్రంథములో మాటలను గుర్తుచేశారు ఈ కార్య క్రమానికి బహుమతులు దాతగా టిపిసిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాబాద్ దర్శన్, చివరి రోజు భోజనాలకు సూర్య పేపర్ రాజు, డా.ప్రవీణ్‌లు దాతలుగా నిలిచారు, ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సునీల్ కుమార్ ట్రెజరర్, శాబాద్ సం జయ్ మోథోడిస్ట్ సంఘం మెన్స్ ప్రసిడెంట్, ప్రోగ్రామ్ కమిటి చైర్మెన్‌గా రాజ్‌కు మార్, తధితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి సహకరించి మోదటి రోజు నుండి భోజనాలు స్పాన్స్‌ర్ చేసినవారికి ప్రతి ఒక్కరికి కృతాజ్ఞాతలు తెలిపారు,

ఘనంగా కళ్యాణకామేశ్వరీ ఆలయ వార్షికోత్సవ పూజలు

శ్రీరామకళ్యాణకామేశ్వరీ నవశక్తి ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీరామకళ్యాణ కామేశ్వరీ నవశక్తి దేవస్థానంలో 21వ వార్షికోత్సవ పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 13న ప్రారంభమైన పూజలు సోమవారం వరకు కొనసాగుతున్నాయని నిర్వహకులు బ్రహ్మశ్రీ బాదంపూడి రామలింగేశ్వరశర్మ తెలిపారు. ఆదివారం గణపతిపూజ, పుణ్యాహవాచనం, సరస్వతీ, దుర్గా, అన్నపూర్ణదేవి మూలవిరాట్‌లకు కళ్యాణ కామేశ్వరీ అమ్మవారికి అభిషేకం, హనుమత్ జయంతి సందర్భంగా అంజనేయస్వామికి అభిషేకం, ఆకుపూజ, అర్చన, మూలమంత్ర హోమాలు, చండీహోమం ఘనంగా నిర్వహించారు. సోమవారం పూర్ణాహుతి, ఉమా కళ్యాణ రామలింగేశ్వరస్వామికి శాంతి కళ్యాణం జరుగుతుందని తెలిపారు. అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు అర్చకులు శివప్రసాద్, శంభుప్రసాద్‌లు పేర్కొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి

మనూర్, మే 14, ప్రభాతవార్త: మండలంలోని రాయిపల్లి గ్రామ సర్పంచ్ రాంచందర్ సోదరుడి కుమారుడి వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివాహ కార్యక్రమానికి మాజీ ఎంపి, టిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్ శెట్కార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాస్‌రావుపాటిల్, నాయకులు బోరంచ మాజీ సర్పంచ్ బైండ్ల నారా యణ, నాగోబారావు, గౌస్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లినాథసూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షణీయం

కొల్చారం, మే14 ప్రభాతవార్త: కొల్చారంలో మల్లినాథసూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం హర్షణీయం అని శ్రీ కోలాచల మల్లినాథ సూరి సాహితీపీఠం అధ్యక్షులు జగదీశ్‌చంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, మన సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా జరుగుతున్న ప్రగతి గీతిక నలు దిశలా మారుమ్రోగేలా కార్యక్రమాలను చేపడతామని సీఎం కేసీఆర్ ప్రకటించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ కవి మల్లినాథసూరి జన్మస్థలమైన మెదక్ జిల్లా కొల్చారంలో కోలాచల మల్లినాథసూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రకటించారని తెలిపారు. ఇందుకోసం కార్యాచరణ ప్రారంభించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆదేశించారని, కొల్చారంలో సంస్కృత విశ్వ విద్యాలయం ఏర్పాటును ప్రకటించినందుకు శ్రీ కోలాచల మల్లినాథ సూర్తి సాహితి పీఠం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

ఆమనగల్లు, మే14, ప్రభాతవార్త: మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో జరుగుతున్న శ్రీ అభయాంజనేయస్వామి, ధ్వజస్థంభ ప్రతిష్టాపన ఆధ్యాత్మిక కార్యక్రమాలు కన్నుల పండువ, వైభవంగా సాగుతున్నాయి. ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమ నిర్వహకులు సుంకిరెడ్డిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఐక్యత ఫౌండేషన్ సహకారంతో శ్రీ అభయాంజనేస్వామి ఆలయాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయలక్ష్మిరాజు, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గీతామందిర్‌లో దీక్షాపరులకు చైర్‌పర్సన్ అన్నదానం

భక్తులకు భోజనం వడ్డిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ గీతామందిర్‌లో ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ హనుమాన్ దీక్షాపరులకు అన్నదానం చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తి, శ్రద్ధలతో హనుమాన్ మాలను ధరించి దీక్ష చేస్తున్న భక్తులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేసి అన్నం వడ్డించారు. ఈసందర్భంగా అంతకుముందు అంజనేస్వామికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రంజ జరిగే హనుమాన్ శోభాయాత్రలో మాలదారులు భక్తి, శాంతియుతంగా పాల్గొనాలని ఎస్ఐ అశోక్‌తో కలిసి దేవాలయాల వద్ద అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహకులు వెంకట్‌రెడ్డి, నాయకులు మన్నె సత్తిరెడ్డి, అర్చకులు, భగవద్గీతా భక్త సమాజం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో హనుమాన్ జయంతి పూజలు

కొడంగల్,మే 14ప్రభాతవార్త హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలో పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో హనుమాన్ జయంతి విశేష పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాకారముగా వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం నిత్య పూజలు కొనసాగుతున్న శ్రీవారి ఆలయంలోని శ్రీవరహస్వామి ఆలయ అవరణలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి వారికి విశేషంగా పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పసుపు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అర్చన పూజలతో శ్రీ వీరాంజనేయస్వామి వారికి ఇష్టమైన వడ ప్రసాదం నైవేద్యం సమర్పిస్తు భక్తులకు తీర్ద ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ ధర్మకర్తలు, పట్టణవాసులు పాల్గొన్నారు.

ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో..

ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅంజనేయస్వామికి ఆకుపూజ, చంధన అలంకరణ, అభిషేకాలు చేశారు. ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్న వీరాంనేయస్వామి ఆలయంలో అంజనేయస్వామిని దీక్షాపరులు, భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్ గీతామందిర్‌లో, ఘణాపూర్ శ్రీసీతారామాంజనేయస్వామి, ఎదులాబాద్ ఊరహనుమాన్, మర్రిపల్లిగూడ, చందుపట్లగూడ, బొక్కోనిగూడ, ఎన్ఎఫ్‌సినగర్, కొండాపూర్, చౌదరిగూడ శ్రీసీతారామ ప్రసన్నాంజనేయస్వామి, వెంకటాపూర్, వెంకటాద్రిటౌన్‌షిప్ తదితర చోట్ల హనుమజ్జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ ఎస్‌బిఐ ఆవరణలో, గీతామందిర్‌లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గత 41 రోజులుగా భక్తి, శ్రద్ధలతో హనుమాన్ దీక్షను కొనసాగిస్తున్న దీక్షాపరులు కొండగట్టు అంజనేయస్వామి దర్శనానికి వాహనాలలో బయలుదేరి వెళ్లారు.

శ్రీహనుమాన్ దేవాలయాల్లో..

ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

శామీర్‌పేట, మే 14, ప్రభాతవార్త

దేవరయాంజాల్‌లోని శ్రీహనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి సందర్భంగ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ఉన్న శ్రీహనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు, ప్రత్యేక పూజలు ఘనంగ జరిగాయి. పలువురు భక్తులు విచ్చేసి గ్రామంలో ఉన్న శ్రీవీరహనుమాన్, శ్రీఅభయాం జనేయస్వామి, శ్రీహనుమాన్‌లను భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్, పి.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లోనూ హనుమాన్ జయంతి సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయాలను సందర్శించి దర్శించుకోవటం జరిగింది.

మల్లన్నస్వామికి బోనాలు సమర్పించేందుకు ఊరేగింపుగా వస్తున్న ప్రజాప్రతినిధులు మహిళలు

మాసానిగూడలో మల్లన్న జాతర

శంకర్‌పల్లి, మే 14, ప్రభాతవార్త: శంకర్‌పల్లి మండలం మాసానిగూడలో ఆదివారం మల్లన్న జాతర కన్నుల పండువగా జరిగింది. బోనాల ఊరేగింపు పోతురాజులు విన్యాసాలు జరిగాయి. మహిళలు మల్లన్నస్వామికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీ సత్తయ్య, ఎంపిటిసి వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

శంకర్‌పల్లి, మే 14, ప్రభాతవార్త: శంకర్‌పల్లిపట్టణంలో హైదరాబాద్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేశాలయానికి మండలంలోని పొద్దుటూరు గ్రామ సర్పంచ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి లక్ష రూపాయాల విరాళాన్ని అయ్యప్ప సేవా సమితి సభ్యులకు ఆదివారం అందజేశారు. పొద్దుటూరు గ్రామానికి చెందిన బొల్లారం వెంకటరెడ్డి, ఎంపిటిసి ప్రవళిక దంపతులు కలిసి దేవాలయానికి లక్షా 11 రూపాయాలను అయ్యప్ప సేవా సమితి సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కూడా ఇలాంటి దేవాలయం నిర్మాణం జరగలేదన్నారు. శంకర్‌పల్లి పట్టణంలో దేవాలయాన్ని నిర్మిచ డం సంతోషంగా ఉందన్నారు.

మహేశ్వరం మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

మహేశ్వరం, మే 14, ప్రభాతవార్త: మహేశ్వరం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రెన్సిపాల్ బి.ధనుంజయ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నుంచి 30వ తేది వరకు స్వీకరించనుట్లు ప్రత్యేక్ష తరగతులు జూన్ 1వ తేది నుండి ప్రారంభయవుతాయని వివరించారు. ఆర్హత కలిగిన విద్యార్థులు టిసి, పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు, ఒక పాస్‌ఫోటోతో మహేశ్వరం మోడల్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇంగ్లీష్ మీడియంలో ఎంపిసి, బైపిసి, సిఇసి, ఎంఇసి గ్రూపుల్లో 44చొప్పున సీట్లు అందుమాటులో ఉన్నాయని చెప్పారు. పదవ తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించనున్నట్లు వివరించార్లు.

నేటి నుండి సిఎం కప్ క్రీడల పోటీలు

మైదానాన్ని పరిశీలిస్తున్న ఎంపిడీఓ ఫారుఖ్ హుస్సేన్

ఆమనగల్లు, మే14, ప్రభాతవార్త: మండల స్థాయి సిఎం కప్ క్రీడల పోటీలు సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి. పోటీలను నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్దం చేశారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలకు పోటీలు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ ఫారుఖ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మే 15 నుండి 17 వరకు మూడురోజుల పాటు టోర్నీ కొనసాగుతుందని, మహిళలు, పురుషులకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి కల్గిన క్రీడాకారులు పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని ఫారూఖ్ హుస్సేన్ కోరారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి : సుధాకర్

యాచారం, మే 14 ప్రభాతవార్త

అంతర్జాతీయ ఎలక్ట్రానిక్ దిగ్గజ సంస్థ ఫాక్స్‌కాన్ కంపెనీ భూమి పూజకు మంత్రులు కెటిఆర్, సబితా ఇంద్రారెడ్డిలు నేడు విచ్చేస్తున్నారని, అనంతరం కొంగర కలాన్ కలెక్టరేట్ వద్ద ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ

సాయిగణేశ్ నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు అడిగితెలుసుకుంటున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

మార్నింగ్ వాక్‌లో సమస్యలపై ఆరా తీసిన చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, మే 14, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని సాయి గణేశ్‌నగర్ కాలనీలో ఆదివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా చైర్మన్ బి. కొండల్ రెడ్డి పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. కాలనీలో రోడ్లు, విద్యుత్, నీటి సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఎదైనా సమస్యలుంటే తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గతంలో రోడ్లు గుంతల మయంగా ఉండగా కాలనీవాసుల అభ్యర్థన మేరకు మట్టిపోయించి రోడ్లల్లోని గుంతలను పూడ్చివేసినట్లు తెలిపారు. ఎ సమస్యలున్నా తన దృష్టికి వస్తే పరిష్కరిస్తానని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కాలనీవాసులు గణేశ్, బుచ్చిరెడ్డి, ప్రవీణ్‌కుమార్, సత్యం, చెన్నూరు శ్రీనివాస్, అలీభాయ్, కోటిరెడ్డి, దిలీప్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం

జిల్లెడు చౌదరిగూడ, మే 14,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవన్ ఆవరణలో సోమవారం సీఎం కప్ 2023 క్రీడాపోటిలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రాడా పోటీలు ఈ నెల 15వ తేది నుంచి 17వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొ న్నారు. కబ్బడి, వాలీబాల్, కో కో , రన్నింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గల యువతి యువకులు క్రీడల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్థల పరిశీలిన చేసిన కాంగ్రెస్ నాయకులు

స్థల పరిశీలన చేస్తున్న కాలంగ్రెస్ నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, మే 14,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణ స్థలంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని రాజుతో పాటు మండల నాయకులు పరిశీలించారు. సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని సన్నహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీఎల్‌పి నేత బట్టి విక్రమార్క పాల్గొంటున్నట్లు తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్యనారాయణరెడ్డి, అంజనేయులు, సలీమ్, వెంకట నర్సింహారెడ్డి, అశోక్, శివకుమార్, రాంరెడ్డి, యాదగిరి, నీలయ్య, రవి, యాదయ్య, జంగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయలో పిఎసిఎస్ చైర్మన్ పూజలు

ప్రత్యేక పూజలో పాల్గొన్న గంప వెంకటేష్ గుప్తా

కడ్తాల్,మే 14 ప్రభాతవార్త : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తున్నదని డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా పేర్కొన్నారు. హిందువుల ఆరాధ్య దైవం హనుమాన్ జయంతి సందర్భంగా కడ్తాల్ పట్టణ కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు భక్తి భావాలు అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బాచిరెడ్డి వెంకట్‌రెడ్డి దంపతులు, అశోక్‌రెడ్డి, హనుమాన్ యూత్ అధ్యక్షులు మహెందర్‌రెడ్డి, జగదీష్, తరుణ్, మల్లేష్, శ్రీమన్నారాయణ పంతులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన విఠల్‌రెడ్డి



వదువరులను ఆశీర్వదిస్తున్న విఠల్‌రెడ్డి

పెద్దేముల్, మే 14, ప్రభాతవార్త: పెద్దెముల్ మండలంలోని కందనెల్లి జీపీఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు, మంబాపూర్ గ్రామానికి చెందిన ఎస్.నారాయన్‌రెడ్డి కుమారుడు భరత్‌తేజరెడ్డి వివాహానికి సీనియర్ నాయకులు పి. విఠల్‌రెడ్డి హజరయ్యారు. నూతన వధువరులైన భరత్‌తేజరెడ్డి, హరిణిలను ఆశీర్వదించారు. వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వరించిన వారిలో పెద్దేముల్ మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు మారెపల్లి వెంకట్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, శిబ్లి, పాండురంగారెడ్డి, గౌతపూర్ రాంరెడ్డి, జనగాం ముకుంద్‌రెడ్డి, నాగులపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

కొల్చారం, మే14 ప్రభాతవార్త: పేదింటి ఆడబిడ్డ వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రామిరెడ్డి రఘువీరారెడ్డి ఆదివారం పుస్తె మెట్టెలు అందజేశారు. మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన బాలమణి, యాదయ్య దంపతుల కుమార్తె దివ్య వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి మంగలి లింగం, శక్తి కేంద్రం ఇంచార్జి సిద్ధిరాంరెడ్డి, ఒగ్గు మహేష్ యాదవ్, రేవు మల్లేష్ యాదవ్, గవ్వల భూమయ్య యాదవ్, బ్యాగరి సురేష్, ఉప స్పంచి బాబు, కోల రవి, కోల పోచయ్య, గ్రామ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పించి రాజ్యాంగ పీఠికను ప్రదర్శిస్తున్న కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు

రాజ్యాంగంతో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: బాబాసాహెబ్ రచించిన భారత రాజ్యాంగం అని న్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక నా య్యం కల్పించిందని పోచారం మున్సిపల్ కౌన్సిలర్-సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షులు బెజ్జంకి హరిప్రసాద్‌రావు అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 109వ వారం నిత్య పూల కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోచారం మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ అన్ని వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే భారత రాజ్యాంగాన్ని అగ్రగామిగా నిలిపారని, రాజ్యాంగ ఫలాలు అందిరికి చేరి న్యాయం కల్గించాలని పేర్కొన్నారు. రాజ్యాంగంతో ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు సిద్ధించి పదవులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజ్యంగ పీఠికపై అందరూ ప్రమాణం చేసి పుస్తకాన్ని ప్రదర్శిం చారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు కె.నర్సింగ్‌రావు, ఎం. రాజేశ్‌కుమార్, ఎం.యాదగిరి, సాయిరాజ్‌నాయక్, గణేశ్, నారాయణ, పరందాస్, జాంనాయక్, అర్జున్, లింగం, వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు, మహిపాల్, జంగయ్య, గణేశ్‌గౌడ్, ఆనంద్, విష్ణు, భరత్, నర్సింగ్‌రావు, సచిన్, నితిన్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుండి, ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం

మోథోడిస్ట్ జిల్లా అధికారి విజయరత్నం

ముగింపు సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

మొయినాబాద్, మే 14, ప్రభాతవార్త : బాల్య వయసులో ఆధ్యాత్మిక చింతన వైపు పిల్లలను నడిపించాలి, బాలుడు నడవాల్సిన త్రోవను బాల్యవయస్సులోనే నేర్పించాలని మొయినాబాద్ మోథోడిస్ట్ చర్చ్ జిల్లా అధికారి రెవ.బి.విజయరత్నం అన్నారు, శనివారం రాత్రి మొయినాబాద్ మోథోడిస్ట్ చర్చిలో వెకేషన్ బైబుల్ పాఠశాలను గత సోమవారం నుండి శనివారం సాయంత్రం వరకు మోథోడిస్ట్ సంఘం సండేస్కూల్ విద్యార్థులతో నిర్వహించారు, ఈ కార్యక్రమం వి.బి.ఎస్ డైరెక్టర్ రజిని సూబాష్ అధ్యక్షతన నిర్వహించారు, గత 5 రోజులుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సండేస్కూల్ టీచర్‌లుగా, మంజుల, సుబాష్, రేచల్, హేమ, జెస్సిలు 5 రోజులుగా సండేస్కూల్ పిల్లలకు క్రీస్తు మార్గము గూర్చి, బైబుల్ పాఠాలు, భోధిస్తు ,డ్యాన్స్‌లు, పాఠలు నేర్పించారు, శనివారం సాయంకాలం, వి.బి.ఎస్ పాఠశాల ముగింపు కార్యాక్రమం నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా మోథోడిస్ట్ మొయినాబాద్ జిల్లా అధికారి రెవ.బి.విజయరత్నం, స్మితా. విజయరత్నం, పాస్టర్ జోయోల్, రోజ్‌లిన్ జోయోల్ హజరయ్యారు, సండేస్కూల్ విద్యార్థులు, 5 రోజులుగా క్రీస్తు, గూర్చిన చరిత్రను, బైబుల్ పాఠాలను, కంటస్త వాఖ్యాలను, క్రీస్తు గూర్చిన ఆట,పాఠలతో అందరిని అల్లరించారు, చివరిగా వాక్యబోధన చేస్తు జిల్లా అధికారి బాల్యంలోనే చిన్న పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోనేలా తల్లి,దండ్రులు చూడాలని అన్నారు, దేవుని యందు, భయ,భక్తులు కలిగి జీవించుట క్రీస్తు యేసుకు ఎంతో ఇష్టమైందని, ఒక సమయంలో క్రీస్తు సువార్త చేస్తున్న సందర్భంలో చిన్న పిల్లలు ఆయన వద్దకు వెళ్తుండగా కోంత మంది ఆపారని, అప్పుడు క్రీస్తు చిన్నవారిని నా యోద్దకు రానివండి, వారిదే పరలోక రాజ్యమని అన్నారు, అనే మాటను గుర్తుచేస్తు, యేసుక్రీస్తుకు చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని తెలిపారు, బైబుల్‌ల్లో బాల్యం గూర్చి ఒక చక్కటి మాట ఉందని, గుర్తు చేస్తు, ఆ మాట బాలుడు నడవాల్సిన త్రోవను వానికి నేర్పుము, వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తోలిగిపోడని, సామేతల 22: 6వ మాటను గ్రంథములో మాటలను గుర్తుచేశారు ఈ కార్య క్రమానికి బహుమతులు దాతగా టిపిసీసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాబాద్ దర్శన్, చివరి రోజు భోజనాలకు సూర్య పేపర్ రాజు, డా.ప్రవీణ్‌లు దాతలుగా నిలిచారు, ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సునీల్ కుమార్ ట్రెజరర్, శాబాద్ సం జయ్ మోథోడిస్ట్ సంఘం మెన్స్ ప్రసిడెంట్, ప్రోగ్రామ్ కమిటి చైర్మెన్‌గా రాజ్‌కు మార్, తధితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి సహకరించి మోదటి రోజు నుండి భోజనాలు స్పాన్స్‌ర్ చేసినవారికి ప్రతి ఒక్కరికి కృతాజ్ఞాతలు తెలిపారు,

ఘనంగా కళ్యాణకామేశ్వరీ ఆలయ వార్షికోత్సవ పూజలు

శ్రీరామకళ్యాణకామేశ్వరీ నవశక్తి ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీరామకళ్యాణ కామేశ్వరీ నవశక్తి దేవస్థానంలో 21వ వార్షికోత్సవ పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 13న ప్రారంభమైన పూజలు సోమవారం వరకు కొనసాగుతున్నాయని నిర్వహకులు బ్రహ్మశ్రీ బాదంపూడి రామలింగేశ్వరశర్మ తెలిపారు. ఆదివారం గణపతిపూజ, పుణ్యాహవాచనం, సరస్వతీ, దుర్గా, అన్నపూర్ణదేవి మూలవిరాట్‌లకు కళ్యాణ కామేశ్వరీ అమ్మవారికి అభిషేకం, హనుమత్ జయంతి సందర్భంగా అంజనేయస్వామికి అభిషేకం, ఆకుపూజ, అర్చన, మూలమంత్ర హోమాలు, చండీహోమం ఘనంగా నిర్వహించారు. సోమవారం పూర్ణాహుతి, ఉమా కళ్యాణ రామలింగేశ్వరస్వామికి శాంతి కళ్యాణం జరుగుతుందని తెలిపారు. అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు అర్చకులు శివప్రసాద్, శంభుప్రసాద్‌లు పేర్కొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి

మనూర్, మే 14, ప్రభాతవార్త: మండలంలోని రాయిపల్లి గ్రామ సర్పంచ్ రాంచందర్ సోదరుడి కుమారుడి వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివాహ కార్యక్రమానికి మాజీ ఎంపి, టిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్ శెట్కార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాస్‌రావుపాటిల్, నాయకులు బోరంచ మాజీ సర్పంచ్ బైండ్ల నారా యణ, నాగోబారావు, గౌస్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లినాథసూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షణీయం

కొల్చారం, మే14 ప్రభాతవార్త: కొల్చారంలో మల్లినాథసూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం హర్షణీయం అని శ్రీ కోలాచల మల్లినాథ సూరి సాహితీపీఠం అధ్యక్షులు జగదీశ్‌చంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, మన సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా జరుగుతున్న ప్రగతి గీతిక నలు దిశలా మారుమ్రోగేలా కార్యక్రమాలను చేపడతామని సీఎం కేసీఆర్ ప్రకటించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ కవి మల్లినాథసూరి జన్మస్థలమైన మెదక్ జిల్లా కొల్చారంలో కోలాచల మల్లినాథసూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రకటించారని తెలిపారు. ఇందుకోసం కార్యాచరణ ప్రారంభించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆదేశించారని, కొల్చారంలో సంస్కృత విశ్వ విద్యాలయం ఏర్పాటును ప్రకటించినందుకు శ్రీ కోలాచల మల్లినాథ సూర్తి సాహితి పీఠం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

ఆమనగల్లు, మే14, ప్రభాతవార్త: మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో జరుగుతున్న శ్రీ అభయాంజనేయస్వామి, ధ్వజస్థంభ ప్రతిష్టాపన ఆధ్యాత్మిక కార్యక్రమాలు కన్నుల పండువ, వైభవంగా సాగుతున్నాయి. ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమ నిర్వహకులు సుంకిరెడ్డిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఐక్యత ఫౌండేషన్ సహకారంతో శ్రీ అభయాంజనేస్వామి ఆలయాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయలక్ష్మిరాజు, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గీతామందిర్‌లో దీక్షాపరులకు చైర్‌పర్సన్ అన్నదానం

భక్తులకు భోజనం వడ్డిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ గీతామందిర్‌లో ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ హనుమాన్ దీక్షాపరులకు అన్నదానం చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తి, శ్రద్ధలతో హనుమాన్ మాలను ధరించి దీక్ష చేస్తున్న భక్తులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేసి అన్నం వడ్డించారు. ఈసందర్భంగా అంతకుముందు అంజనేస్వామికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రంజ జరిగే హనుమాన్ శోభాయాత్రలో మాలదారులు భక్తి, శాంతియుతంగా పాల్గొనాలని ఎస్ఐ అశోక్‌తో కలిసి దేవాలయాల వద్ద అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహకులు వెంకట్‌రెడ్డి, నాయకులు మన్నె సత్తిరెడ్డి, అర్చకులు, భగవద్గీతా భక్త సమాజం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో హనుమాన్ జయంతి పూజలు

కొడంగల్,మే 14ప్రభాతవార్త హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలో పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో హనుమాన్ జయంతి విశేష పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాకారముగా వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం నిత్య పూజలు కొనసాగుతున్న శ్రీవారి ఆలయంలోని శ్రీవరహస్వామి ఆలయ అవరణలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి వారికి విశేషంగా పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పసుపు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అర్చన పూజలతో శ్రీ వీరాంజనేయస్వామి వారికి ఇష్టమైన వడ ప్రసాదం నైవేద్యం సమర్పిస్తు భక్తులకు తీర్ద ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ ధర్మకర్తలు, పట్టణవాసులు పాల్గొన్నారు.

ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో..

ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅంజనేయస్వామికి ఆకుపూజ, చందన అలంకరణ, అభిషేకాలు చేశారు. ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్న వీరాంనేయస్వామి ఆలయంలో అంజనేయస్వామిని దీక్షాపరులు, భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్ గీతామందిర్‌లో, ఘణాపూర్ శ్రీసీతారామాంజనేయస్వామి, ఎదులాబాద్ ఊరహనుమాన్, మర్రిపల్లిగూడ, చందుపట్లగూడ, బొక్కోనిగూడ, ఎన్ఎఫ్‌సినగర్, కొండాపూర్, చౌదరిగూడ శ్రీసీతారామ ప్రసన్నాంజనేయస్వామి, వెంకటాపూర్, వెంకటాద్రిటౌన్‌షిప్ తదితర చోట్ల హనుమజ్జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ ఎస్‌బిఐ ఆవరణలో, గీతామందిర్‌లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గత 41 రోజులుగా భక్తి, శ్రద్ధలతో హనుమాన్ దీక్షను కొనసాగిస్తున్న దీక్షాపరులు కొండగట్టు అంజనేయస్వామి దర్శనానికి వాహనాలలో బయలుదేరి వెళ్లారు.

శ్రీహనుమాన్ దేవాలయాల్లో..

ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

శామీర్‌పేట, మే 14, ప్రభాతవార్త

దేవరయాంజాల్‌లోని శ్రీహనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి సందర్భంగ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ఉన్న శ్రీహనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు, ప్రత్యేక పూజలు ఘనంగ జరిగాయి. పలువురు భక్తులు విచ్చేసి గ్రామంలో ఉన్న శ్రీవీరహనుమాన్, శ్రీఅభయాం జనేయస్వామి, శ్రీహనుమాన్‌లను భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్, పి.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లోనూ హనుమాన్ జయంతి సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయాలను సందర్శించి దర్శించుకోవటం జరిగింది.

అక్షరాస్యతలో విద్యార్థులకు సాధికారత అందిస్తున్న ఎలక్ట్రోస్టీల్

భారతదేశంలోని డక్టైల్ ఐరన్ పైపులు ఫిట్టింగ్‌ల తయారీ అగ్రగామిగా ఉన్న ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ ఇటీవల తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆంధ్రప్రదేశ్‌లోని తిరపతి జిల్లాలో గల శ్రీకాల హస్తి పరిసర గ్రామాల్లో ఉంటున్న విద్యార్థులకు సాధికారత కల్పించేందుకు కంప్యూటర్ అక్షరాస్యత శిక్షణను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో శ్రీకాలహస్తి వర్క్స్ చీఫ్ ఆపరేటర్ ఆఫీసర్ సురేష్ ఖండేల్వా ల్ మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక ఆర్థిక పరిస్థితుల్లో సాంకేతిక ప్రాముఖ్యతను పరిగణలోకి తీసుకుని తమ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా తాము దీనిని చేపట్టామన్నారు.

మల్లన్నస్వామికి బోనాలు సమర్పించేందుకు ఊరేగింపుగా వస్తున్న ప్రజాప్రతినిధులు మహిళలు

మాసానిగూడలో మల్లన్న జాతర

శంకర్‌పల్లి, మే 14, ప్రభాతవార్త: శంకర్‌పల్లి మండలం మాసానిగూడలో ఆదివారం మల్లన్న జాతర కన్నుల పండువగా జరిగింది. బోనాల ఊరేగింపు పోతురాజులు విన్యాసాలు జరిగాయి. మహిళలు మల్లన్నస్వామికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీ సత్తయ్య, ఎంపిటిసి వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

శంకర్‌పల్లి, మే 14, ప్రభాతవార్త: శంకర్‌పల్లిపట్టణంలో హైదరాబాద్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేశాలయానికి మండలంలోని పొద్దుటూరు గ్రామ సర్పంచ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి లక్ష రూపాయాల విరాళాన్ని అయ్యప్ప సేవా సమితి సభ్యులకు ఆదివారం అందజేశారు. పొద్దుటూరు గ్రామానికి చెందిన బొల్లారం వెంకటరెడ్డి, ఎంపిటిసి ప్రవళిక దంపతులు కలిసి దేవాలయానికి లక్షా 11 రూపాయాలను అయ్యప్ప సేవా సమితి సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కూడా ఇలాంటి దేవాలయం నిర్మాణం జరగలేదన్నారు. శంకర్‌పల్లి పట్టణంలో దేవాలయాన్ని నిర్మిచ డం సంతోషంగా ఉందన్నారు.

మహేశ్వరం మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

మహేశ్వరం, మే 14, ప్రభాతవార్త: మహేశ్వరం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రెన్సిపాల్ బి.ధనుంజయ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నుంచి 30వ తేది వరకు స్వీకరించనుట్లు ప్రత్యేక్ష తరగతులు జూన్ 1వ తేది నుండి ప్రారంభయవుతాయని వివరించారు. ఆర్హత కలిగిన విద్యార్థులు టిసి, పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు, ఒక పాస్‌ఫోటోతో మహేశ్వరం మోడల్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇంగ్లీష్ మీడియంలో ఎంపిసి, బైపిసి, సిఇసి, ఎంఇసి గ్రూపుల్లో 44చొప్పున సీట్లు అందుమాటులో ఉన్నాయని చెప్పారు. పదవ తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించనున్నట్లు వివరించార్లు.

నేటి నుండి సిఎం కప్ క్రీడల పోటీలు

మైదానాన్ని పరిశీలిస్తున్న ఎంపిడీఓ ఫారుఖ్ హుస్సేన్

ఆమనగల్లు, మే14, ప్రభాతవార్త: మండల స్థాయి సిఎం కప్ క్రీడల పోటీలు సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి. పోటీలను నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్దం చేశారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలకు పోటీలు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ